

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# దోమల నివారణకు ప్రణాళిక బద్దంగా చర్యలు

## ఇన్‌చార్జ్ మేయర్



**నెల్లూరు కార్పోరేషన్, జనవరి 28 ప్రభాతవార్త :** నగరవ్యాప్తంగా తీవ్ర సమస్యగా ఉన్న దోమల నివారణకు డివిజన్ల వారీగా ప్రణాళికబద్దంగా చర్యలను చేపట్టి పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు కృషి చేస్తున్నామని నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ మేయర్ తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శానిటేషన్ విభాగం వారాంతపు సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. సమావేశంలో ఇన్‌చార్జ్ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, కమిషనర్ వై.ఓ.నందన్‌లు పాల్గొని వివిధ అంశాలపై శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ మేయర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థచే ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజలకు ఆరోగ్యకర జీవనానికి అవసరమైన ఏర్పాట్లు అందించడం ప్రధాన బాధ్యత అని, దోమలమందు పిచికారీని డ్రైను కాలువులతో పాటు చెట్లు, పొదలలో పిచికారి చేయడంతో పాటు క్రమం తప్పకుండా ఫాగింగ్ చేపట్టడం, కాలువల్లో ఆయిల్‌బాల్స్ వేయడం దోమలను నియంత్రించేందుకు అవకాశం ఉందని మేయర్ తెలిపారు. కమిషనర్ నందన్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేయడం, మలమూత్ర విసర్జన చేయడం నిషేదించిన సింగల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడటం, భవన నిర్మాణాల వ్యర్థాలను రోడ్లపై వేయడం తదితర వాటిపై కఠినంగా వ్యవరహరించి అపరాధ రుసుంలు విధించేందుకు చర్యలు తీసుకొంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ వెటర్నరీ వైద్యులు, మదన్‌మోహన్, మలేరియా విభాగం అధికారం డాక్టర్ జిజియా, టిపిఆర్ఓ వాసుబాబు, శానిటేషన్ విభాగం అధికారులు, ఇన్స్‌పెక్టర్లు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టరేట్ సెక్షన్లో తనిఖీ చేసిన డిఆర్‌ఓ విజయ్ కుమార్

- ఖాళీగా దర్శనం ఇచ్చిన సెక్షన్ సీట్లు - తీరు మారకపోతే చర్యలు తప్పవు
- డిఆర్‌ఓఎన్ విజయ్ కుమార్



**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 28, ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సిబ్బంది పనితీరు ఎంత చెప్పినా మారడం లేదు పని వేళలలో తప్పనిసరిగా సిబ్బంది 10.30 గంటలకు రావాలని సర్కులర్ జారీ చేసి అందరికీ చెప్పిన విషయం విధేయతమే కానీ కొంతమంది కార్యాలయ సిబ్బంది ప్రోటోకాల్ పాటించకపోవడంతో 12 గంటలైనా సీట్లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఈ విషయంపై డిఆర్ఓ విజయ్ కుమార్ బుధవారం ఆకస్మకంగా కార్యాలయ సెక్షన్లో తనిఖీ చేశారు నిర్లక్ష్యంగా ఉన్న, వారిపై చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరిం చారు. పని వేళల్లో ఫోన్లు పక్కనపెట్టి పనిచేయాలని కార్యాలయ సిబ్బందికి తెలియజేశారు



ఏ, బి,సి,డి,ఇ,ఎఫ్, సెక్షన్లలో తిరిగిన డిఆర్ఓ ల్యాండ్ సెక్షన్, పిజిఆర్ ఎస్,రికార్డ్ రూమ్, ఎన్ఐసియు, తిరిగి కలెక్టర్ కార్యాలయ సిబ్బందితో మాట్లాడారు. డిఆర్ఓతో పాటు ఏవోటీ విజయ్ కుమార్, కేర్ టేకర్ సల్లావుద్దీన్ తదితరులు వెంట ఉన్నారు.

# ఆత్మస్థైర్యంతో ముందుకు సాగండి

- మనల్ని బలమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడానికే జీవితంలో కష్టాలొస్తాయి
- దృఢంగా ఎదుర్కోవాలి
- కరోనా సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి
- విద్యార్థుల్లో కొత్త ఆశ, ఆత్మవిశ్వాసాన్ని నింపిన కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్,జనవరి 28, ప్రభాతవార్త** చదువు, క్రమశిక్షణ, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే ఏ పరిస్థితినైనా జయించవచ్చని జిల్లా కలెక్టర్ శ్రీహిమాన్షు శుక్ల విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. బుధవారం కలెక్టర్ తన చాంబర్‌లో కరోనా మహమ్మారి సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులతో హృదయపూర్వకంగా ముఖాముఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయానికి సంబంధించిన పోస్టాఫీసు పాస్‌బుక్స్,సర్టిఫికెట్లను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమం మొత్తం మానవీ యత, ఆప్యాయత, ధైర్యం నింపే మాటలతో సాగింది. విద్యార్థులను పేరుపేరున పలకరించిన కలెక్టర్, వారి చదువు, ఆరోగ్యం, భవిష్యత్ లక్ష్యాలు, ఎదురవుతున్న ఇబ్బందులపై ఆత్మీయంగా మాట్లాడారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలు మనల్ని బలహీనుల్ని చేయడానికి కాదు, బలమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడానికి వస్తాయని తెలిపారు. ఆత్మస్థైర్యంతో ఉంటే ఏ లక్ష్యానైనా సాధించవచ్చని విద్యార్థుల్లో ధైర్యం నింపారు. ఒక స్పష్టమైన ప్రణాళికతో చదవాలని, ప్రతిరోజూ పాఠ్యాంశాలతో పాటు గతంలో చదివిన అంశాలను కూడా నెమరువేసుకోవాలని సూచించారు. పాఠ్యాంశాల్లోని ముఖ్యమైన అంశాలను గుర్తుపెట్టుకుంటే విజయం సులభమవుతుందని తెలిపారు. మానవ విలువలు, మంచి స్వభావమే జీవితంలో అత్యంత ముఖ్యమని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచిస్తూ, ఎప్పుడైనా సహాయం అవసరమైతే తనను నేరుగా సంప్రదించాలని విద్యార్థులకు కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ ముఖాముఖీ కార్యక్రమం విద్యార్థుల్లో కొత్త ఆశ, ఆత్మవిశ్వాసాన్ని నింపింది. కరోనా సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన జిల్లాలోని 24 మంది విద్యార్థులకు పీఎం కేర్స్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.10 లక్షలు చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించి, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థుల పేరుతో ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సంబంధిత పోస్టాఫీసు పాస్‌బుక్స్‌ను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హేనా సుజన్, బాలల సంరక్షణాధికారి సురేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# సీతారామపురం అటవీ ప్రాంతంలో పర్యటించిన జెసి



**సీతారామపురం జనవరి 28 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని గంగవరం గ్రామంలో బుధవారం నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ మొగలి వెంకటేశ్వర్లు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కండలేరు స్పిల్‌వే పనులలో భాగంగా అటవీ శాఖకు చెందిన 4.86 హెక్టార్లలలో భూములనుఉపయోగించుకున్నందుకు వాటి పర్యావసానంగా రెవిన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమి 14.32 ఎకరాల భూమి అటవీశాఖకు బదలాయింపు విష యమై భూమిని పరిశీలించేందుకు తహసిల్దారు షేక్ ఫజిహా రెవిన్యూ శాఖ తోకలిసి గంగవరంలో పర్యటించారు. గంగవరం గ్రామంలోఅటవీ ప్రాంతానికి సమీపంలోని భూమిని పరిశీలించామని అయితే అక్కడ గ్రామస్తుల నుండిపలు అభ్యంతర కర వినతులు వచ్చాయన్నారు. తమ గ్రామానికి సంబందించిన ప్రభుత్వ భూమినిఅటవీ శాఖకు బదలాయిస్తే పశువుల మేతకు మరియు జీవా లను మేపుకోవడానికి ,తిరగడానికిఇబ్బందికరంగా ఉంటుందని అటువంటి పరిస్దితులు గమనించి అట వీశాఖకు భూ కేటాయింపు పనులనుపునరాలోచించాలని ప్రజల నుండి విజ్ఞప్తులు అందాయన్నారు. అ నంతరం స్దానిక తహసిల్దారు కార్యాలయాన్నిఆయన తనీఖి చేసి రికార్డులను పరిశీలించారు. సిబ్బందితో రివ్వు మీటింగ్ ఏర్పాటు చేశారు. శిదిలావస్తుకు చేరినరెవిన్యూ కార్యాలయం మరమ్మత్తులకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో తహసిల్దారు షేక్ షజిహా, ఆర్ఐ సుభానీ, సర్వేయర్ శ్రీకాంత్,విఆర్ఒలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆటోడ్రైవర్‌పై పోక్సో కేసు నమోదు

**కోట, జనవరి 28 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా చిట్టమూరు మండలానికి చెందిన ఓ బాలిక తల్లిదండ్రులతో గొడవపడి ఈ నెల 27వ తేదీన తన అమ్మమ్మ ఊరికి బయలుదేరి వెళ్లింది. కోట మండలం తిన్నెలపూడికి చెందిన పాలక్యాన్లు సరఫరా చేసే ఆటోడ్రైవర్ వెంకటయ్య ఆ బాలికను ఊరికి తీసుకెళతానని నమ్మించాడు. ఈ నేపథ్యంలో కోట మండలం కొండుగుంట అటవీ ప్రాంతంలో ఆ బాలికపై అత్యాచారయత్నం చేశాడు. కొండుగుంట గ్రామస్తులు గమనించి ఆటోడ్రైవర్‌కు దేహశుద్ధి చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం గూడూరు రూరల్ సిఐ కిషోర్‌బాబు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఆ మేరకు సిఐ కిషోర్‌బాబు 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశారని తెలిపారు. ఈ కేసుపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పల్లిపాడు డైట్ కళాశాలకు మహర్ధశ

- రూ.13.50 కోట్లతో నూతన భవనాలకు శంకుస్థాపన
- యంత్రాలు ఎన్ని వచ్చిన ఉపాధ్యాయుడి స్థానాన్ని భర్తీ చేయలేవు
- విద్యార్థులను సంస్కారవంతులుగా తీర్చిదిద్దేది గురువులే
- శంకుస్థాపన కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి





**ఇందుకూరుపేట, జనవరి 28, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలం పల్లిపాడులోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ కళాశాలకు మహర్ధశ పట్టిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొ న్నారు. బుధవారం సమగ్ర శిక్ష ఆద్వర్యంలో రూ. 13.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన భవన సముదాయానికి ఆమె ఘనంగా శంకుస్థాపన చేశారు. విద్యాసంస్కరణల్లో భాగంగా పునర్నిర్మాణం ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ 1990లో నిర్మించిన ఈ డైట్ కళాశాల భవనాలు ప్రస్తుతం శిధిలావస్థకు చేరాయని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన విద్యా సంస్కరణల్లో భాగంగా ఈ చారిత్రక సంస్థకు కొత్త జవజీవాలు పోసేందుకు నిధులు మంజూరు చేయిం చామని తెలిపారు. ఎందరో గొప్ప ఉపాధ్యాయులను అందించిన ఈ సంస్థ తన నియోజకవర్గంలో ఉండటం గర్వకారణమని తెలిపారు. అత్యాధునిక వసతులతో నిర్మాణాలు నూతనంగా నిర్మించబోయే భవనాల్లో కాలానికి అనుగుణంగా అన్ని వసతులు కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. డిజిటల్ క్లాస్ రూమ్స్ అత్యాధునిక లైబ్రరీ. శిక్షణార్థులకు డార్మిటరీలు, సిబ్బందికి స్టాఫ్ క్వార్టర్స్. విశాలమైన సెమినార్ హాళ్లు. సాంకేతికత ఎంత పెరిగినా, విద్యార్థులను సంస్కారవంతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే. నేటి టీచర్లు కేవలం బోధనకే పరిమితం కాకుండా విద్యార్థులకు సరైన మార్గం చూపే మెంటార్స్‌గా మారాలి అని ఆమె పిలుపునిచ్చారు. పనులను నాణ్యతతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను, ఇంజనీర్లను ఆదేశించారు.

ప్రజా సమస్యలపై స్పందనః ఇదే క్రమంలో పల్లిపాడు వద్ద పెన్నా నది పొర్లుకట్టలను బలోపేతం చేయాలని స్థానికులు కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.బాలాజీ రావు, టీడీపీ సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, డైరక్టర్ వీరేంద్ర నాయుడు, చెంచు కిషోర్ యాదవ్, గుండాల కృ ష్ణారెడ్డి, చింతంపంటి వెంకట రమణయ్య, హరీష్, అవ్వారు ఏడుకొండలు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రైన్స్‌పై ప్రతేక దృష్టి పెట్టి అవసరమైన చర్యలు తీసుకోండి : జిల్లా కలెక్టర్



**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 28, ప్రభాత వార్త** నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు చెత్త సేకరణ, డీసిల్ట్రేషన్, డ్రైన్ల మరమ్మత్తులు తదితరులకు సంబంధించి నిర్దేశిత నమూనాలలో వివరాలను కచ్చితంగా పొందుపరచాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్‌లో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ తొలి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కమిటీలో చైర్మన్గా జిల్లా కలెక్టర్, మెంబర్ కన్వీనర్‌గా నగర పాలక సంస్థ కమిషనర్, మెంబర్లుగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ, మున్సిపల్ కమిషనర్లు ఉంటారన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానంగా నాలుగు రకాల డ్రైన్స్ ఉంటాయని మేజర్, మీడియం, నల్లాలు ఉంటాయన్నారు. మున్సిపల్ కమిషనర్లు వారి పరిధిలోని సిబ్బందితో సమావేశాలు నిర్వహించి అవసరమైన సూచనలు సలహాలు అందజేసి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాల మేరకు నిర్ణీత ప్రొఫార్మాలో వివరాలు పొందుపరచాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం కాలువలలో పూడిక తీయడం వంటి పనులు నిర్ణీత సమయాల్లో పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా డ్రైన్స్ విషయంలో దృష్టి పెట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ నందన్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ కుమార్, హెల్త్ ఆఫీసర్ కనకాద్రి, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతను పట్టించుకోరా..?



**నెల్లూరు అగ్రికల్చర్, జనవరి 28, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలో రైతులు యూరియా కొరతతో అవస్థలు పడుతున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లాఅధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు ఆయన వైఎస్సార్‌సీపీ సూళ్లూరుపేట సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, ఆ పార్టీ జిల్లా రైతు విభాగం అధ్యక్షులు శివుని నరసింహారెడ్డి, రైతులతో కలిసి యూరియా కొరతపై ఆందోళన చేపట్టారు. బుధవారం నెల్లూరులోని ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆ శాఖ జాయింట్ డైరెక్టర్ పి.సత్యవాణిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత రబీ సీజన్లో అవసరమైన మేరకు యూరియా అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ ప్రభుత్వంలో రైతుకు గిట్టుబాటు ధర లేక ఇప్పటికే రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారని,ఇప్పుడు యూరియా కూడా దొరకకపోవడంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందన్నారు. యూరియా కొరతను వెంటనే తీర్చకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రైతు సమస్యలపై చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగిస్తే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. రైతులకు అందాల్సిన యూరియాని లారీలలో దిగిన వెంటనే తెలుగుదేశం పార్టీ నాయకులు తమ ఇష్టానుసారం అక్రమంగా తరలించుకుపోతున్నారని ఆరోపించారు. యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలైన్‌లో నిలబడాల్సిన దుస్థితి ఏర్పడిందని సాగు పనులు వదిలేసి ఎరువులు కోసం తిరుగుతున్నా, పట్టించుకునే నాధుడే లేడన్నారు.

# సంగం-కొరిమెర్ల రహదారి సమీపంలో కొండపై 150 అడుగుల గుంత, క్షుద్రపూజల కలకలం





**సంగం జనవరి 28 ప్రభాతవార్త** సంగం-కొరిమెర్ల రహదారి సమీపంలో కొండపైన భారీ గుంత కలకలం రేపింది. సుమారు 150 అడుగుల మేర లోతుగా గుంతను గుర్తు తెలియని వ్యక్తులు తవ్వేరు. అటవీ ప్రాంతానికి సమీపంలో గుంత తవ్వడం జరగడంతో స్దాని కులు భయాందోళనకుగురౌతున్నారు. గుంత వద్ద పూజా సామాగ్రి, కొబ్బరికాయాలు, నిమ్మ కాయాలు, అరబత్తీలులభ్యం కావడం, గుంత తవ్వేందుకు ఉపయోగించిన పనిముట్లు అక్కడే వదిలి వెళ్ళడం ,మేకలు కాస్తున్న కాపరికి అనుమానాస్పందంగా కంటబడ్డాయి అలాగే మేకలు కాస్తున్న వారికి అనుమానాస్పదంగా గుర్తు తెలియని వ్యక్తులు కంట బడడంతో వివరాలు అడగగానే అక్కడి నుండిహడావుడిగా వ్యక్తులు పరారైయ్యారు. గుప్ప నిధుల కోసమే తవ్వకాలు చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్న స్దానికులు, విషయం తెలుసుకున్న వెంటనే గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ రాజేష్ సంఘటనా స్దలానికి చేరుకొని పరిశీలించారు. దర్యాప్తు చేస్తున్నారుజ

# కలెక్టరేట్‌లో ఘనంగా జాతీయ మాజీ సైనికుల దినోత్సవం

- దేశభక్తిలో తలవంచని ధీరుల త్యాగాలు వెలకట్టలేని
- జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్



**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 28, ప్రభాతవార్త:** దేశభక్తిలో తలవంచని ధీరులు, దేశ రక్షణలో వెనకడుగు వేయని వీరులు, శత్రుమూకలకు వెన్ను చూపని త్యాగధనులు, ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన వీర జవానుల సేవలను స్మరిస్తూ జాతీయ మాజీ సైనికుల దినోత్సవం (నేషనల్ వెటరన్స్ డే)ను బుధవారం నెల్లూరు నగరంలోని తిక్కన ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి ఎన్. విజయకుమార్ జిల్లాలోని 70 సంవత్సరాలు దాటిన 30 మంది మాజీ సైనికులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. 1965, 1971 యుద్ధాలు మరియు 1999 ఆపరేషన్ విజయ్ లో పాల్గొన్న సైనికుల అసమాన ధైర్యసాహసాలను డిఆర్ఓ ప్రత్యేకంగా కొనియాడారు. దేశ రక్షణలో వారి త్యాగం ఎనలేనిదని, అటువంటి వీరులను గౌరవించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ విధంగా యుద్ధాలలో పాల్గొన్న మాజీ సైనికులను సత్కరించడం గొప్ప గౌరవం మరియు అపూర్వ అవకాశం అని అన్నారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారి జి. హరికృష్ణ, అఖిల భారతీయ పూర్వ సైనిక సేవా సమితి రాష్ట్ర కార్యదర్శి మాజీ వింగ్ కమాండర్ శ్యాం ప్రసాద్, నెల్లూరు జిల్లా మాజీ సైనికుల అసోసియేషన్ అధ్యక్షులు కరేటి కళాధర్, ఉపాధ్యక్షులు మేడేపల్లి రత్నయ్య, కావలి అసోసియేషన్ అధ్యక్షులు రాజా రావు,మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు, సైనిక్ భవన్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన సాయుధ బలగాల వార్షిక సమీకరణ

- గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ



**నెల్లూరు క్రైం, జనవరి 28, ప్రభాత వార్త:** ఆకర్షణీయంగా అలంకరించిన పోలీసు కవాతు మైదానంలో, ఆహ్లాదక ంమైన వాతావరణంలో బుధవారం సాయుధ బలగాల వార్షిక సమీకరణ కార్యక్రమం నిర్వహించారు. బ్యాండ్ పార్టీ వాయిద్యాల మధ్య సాయుధ బలగాలు కనువిందైన కవాతును జిల్లా యస్.పి. అజిత వెజెండ్ల వీక్షిస్తూ గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా సాయుధ పోలీస్ బలగాలు ఎల్లప్పుడూ పూర్తిస్థాయి శారీరక, మానసిక ఫిట్‌నెస్‌తో సిద్ధంగా ఉండి, ప్రజా భద్రతకు అంకితభావంతో విధులు నిర్వహించాలని ఎస్పీ స్పష్టం చేశారు. పోలీసు సిబ్బంది సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ, వారి సమస్యలను నేరుగా తెలుసుకునే ఉద్దేశ్యంతో, సంపర్క్ ద్వారా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలో కీలకమైన, సంక్లిష్టమైన విధులు నిర్వర్తించే ఏ.ఆర్ విభాగంలో ప్రతి ఒక్కరు తమ వృత్తి నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. మొబలైజేషన్ శిక్షణలో అలవడిన క్రమశిక్షణ, ఉన్నత శారీరక ప్రమాణాలు, మానసిక సమతుల్యతను సంవత్సరం పొడవునా కొనసాగించాలని సూచించారు. ప్రజలు బాగుండాలంటే పోలీసింగ్ బాగుండాలనీ, అందుకు ప్రతి పోలీసు తన శారీరక - మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఫైరింగ్ ప్రాక్టీస్, ఆయుధాల వినియోగం, డ్రిల్, మార్చ్ ఫాస్ట్, మాబ్ కంట్రోల్, వివిఐపి ఎస్కార్ట్స్, పిఎస్ఓ, బందోబస్త్ వంటి అంశాల్లో నేర్చుకున్న శిక్షణా నైపుణ్యాలను విధుల్లో సమర్థవంతంగా వినియోగించాలన్నారు. అనంతరం ఏఆర్ డిఎస్పీ చంద్రమోహన్ మాట్లాడుతూ రెండు వారాల పాటు జరిగిన వార్షిక సమీకరణలో యోగ, ఆయుధాల శిక్షణ, ఫైరింగ్ ప్రాక్టీస్, డ్రిల్, మాబ్ కంట్రోల్, బందోబస్త్, ఆరోగ్యం తదితర అంశాలపై సమగ్ర శిక్షణ అందించినట్లు తెలిపారు. పరేడ్ చాలా అద్భుతంగా ఉందని, పెరేడ్ నిర్వహించిన ఆర్ఐ అడ్మిన్ హరిబాబుని, సిబ్బంది, బ్యాండ్ వారిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్ సౌజన్య, నెల్లూరు టౌన్ నెల్లూరు టౌన్ ఏఎస్‌పి దీక్ష, ఎస్పి,రూరల్, కావలి,ఆత్మకూరు, గూడూరు, ఏఆర్, డిటిసి, డిఎస్పి, ఆర్ఐలు, ఎస్‌బి సిఐలు, టౌన్ సిఐలు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.



## చేజర్లలో ఉపాధీ హామి సామాజిక తనీఖి బహిరంగ సభ



**చేజర్ల జనవరి 28 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామిణీ ఉపాధీ పథకం 18 వ విడత సామాజిక తనీకి బహిరంగ సభ ఎంపిడిఒ కార్యాలయం సమీపంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్బంగా 26 గ్రామ పంచాయితీలో ఉపాధీమి హామి పథకం ద్వారా 01.04.2024 సంవత్సరం నుండి 31.03.2025 వరకు జరిగిన ఉపాధీ హామి పనులకు సంబందించి సామాజిక తనీఖి బహిరంగ సభ నిర్వహించారు. ఎనిమిది కోట్ల 78 లక్షల తొమ్మిది వేల 122 రూపాయాలు పనులు జరగగా సామాజిక తనీఖిలో 48869 రూపాయాలు అవకతవకలు జరిగినట్లు అధికారులు నిర్దారించారు. ఈ కార్యక్రమంలో ఉపాధీ హామి ప్రాజక్టు డైరక్టర్ గంగాభవానీ ఏపిడి ప్రతాప్‌రెడ్డి, విజిలెన్స్ అధికారి విజయలక్ష్మీ, ఎంపిడిఒ అమర్,ఎస్ఆర్పి రవి, ప్రజా ప్రతినిధులు,డిఆర్పిలు ఉపాధీహామి అధికారులు రైతులు పాల్గొన్నారు.

## తూర్పు కంభంపాడులో ఉచిత పశువైద్యశిబిరం



**చేజర్ల జనరవి 28 ప్రభాతవార్త :** చేజర్ల మండలం తూర్పుకంభంపాడు,చేజర్ల గ్రామాలలో ఉచిత పశు వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు.ఈ సందర్బంగా తూర్పు కంభంపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సినీ యర్ నాయకుడు మాజీ ఎంపిపి అన్నలూరు శ్రీని వా సులు నాయుడు మాజీ సర్పంచ్ కొమ్మి రమేష్ నాయు డు ముఖ్య అతిధులుగా హాజరై పశువైద్య శిబిరంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతు పాడి రైతులకు కూటమి ప్రభుత్వం అందించే పథకాలను పాడి రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. గొర్రెలు, దూడలకు సంబందించి నట్టల మందును పంపీణి చేశారు. అలాగే చేజర్లలలో పశువైద్యశిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపిపి రావి పెంచలరెడ్డి సొసైటీ అద్యక్షులు బూదల్ల వీర రాఘవరెడ్డి, రావి లక్ష్మీనరస్సారెడ్డి పాల్గోని పాడి రైతులకు ప్రభుత్వం అందించే పథకాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పశువైద్యాధికారి పి రాజేష్, పశువైద్యసిబ్బంది శ్రీకాంత్ మల్లికార్జున సిబ్బంది పాడి రైతులు పాల్గోన్నారు.

## చౌకచర్ల గ్రామంలో పొలం పిలుస్తుంది



**విడవలూరు,జనవరి 28 ప్రభాతవార్త :** మండలం చౌకచర్ల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మం డల వ్యవసాయ అధికారిని సిహెచ్ శ్రీలక్ష్మి ఆధ్వ ర్యం లో నిర్వహించారు. రైతులకు బ్రోమో డయాలిన్ ఎలకల మందు తయారు చేసి పంపిణీ చేశారు. రైతుల ందరూ కూడా ఫార్మర్ రిజిస్ట్రేషన్ రైతు విశిష్ట సంఖ్య పొం దాలని పెండింగ్ ఉన్న రైతులు వెంటనే గ్రామ వ్యవ సాయ సహాయకులను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. ఛాంపియన్ ఫార్మర్ పోలిరెడ్డి అశోక్ కుమార్ రెడ్డి వరి పంటని సందర్శించి సోలార్ ట్రాప్ యొక్క ఉపయోగాన్ని రైతులకు తెలియజేశారు . ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని తదుపరి రైతు యొక్క వివరాలను ఈ కర్షక్ వెబ్సైట్ నందు చూసుకునే సౌకర్యం ఉన్నదని రైతులకు తెలిపారు. ఏపీ ఏఐఎంఎస్ 2.0 ఆప్ ను రైతుల యొక్క మొబైల్స్ నందు ఇన్స్టాల్ చేపించి రైతుకు వాటి యొక్క ఉపయోగాన్ని వివరించారు. కార్యక్రమంలో వి ఏ ఏ సిహెచ్.చాత్విక సర్పంచ్ వినోద్ మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు

## ఐదురోజులకు పనిదినాలను కుదించాలి

**కావలి, జనవరి 28 ప్రభాతవార్త :** బ్యాంకు ఉద్యోగుల పనిదినాలను ఐదు రోజులకు కుదించాలని యుఎఫ్‌బియు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎస్‌బిఐ మెయిన్‌బ్రాంచ్ నందు బ్యాంకు ఉద్యోగులు బుధవారం ఆందోళన బాట పట్టి నిరసనలు తెలియజేసి నినాదాలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా నిరసన కన్వీనర్ శ్రీనివాసులురెడ్డి, కోకన్వీనర్ లక్ష్మీనారాయణరెడ్డిలు మాట్లాడారు. పనిఒత్తిడి పెరుగుతున్నందున బ్యాంకు ఉద్యోగుల పనిదినాలను ఐదు రోజులకు కుదించి పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేయడం జరిగింది. బ్యాంకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు, సిఐటియు, ఎల్ఐసి, యూనియన్ నేత హరినారపురెడ్డి సామాజిక కార్యకర్త మాలకొండ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 ఉద్యోగాన్ని సాధించిన నిరుపేద మహిళ



**కావలి, జనవరి 28 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం,చలంచర్ల పంచాయితీ పరిధిలోని కుగ్రామమైన పేపర్లవారిపాలెం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మొగలిగుండ్ల మాల్యాద్రి ప్రమీల దంపతుల కుమార్తె మొగలిగుండ్ల కవిత కష్టపడి చదివి గ్రూప్-2లో ప్రతిభ సాధించి రాష్ట్ర స్థాయి పే అకౌంట్ ఆఫీసర్ ఉద్యోగాన్ని సాధించడం జరిగింది. ఈ సందర్భంగా కవిత కష్టపడి ఉద్యోగాన్ని సాదిం చడం పట్ల ఆ గ్రామంలోనే కాకుండా కావలి మండల స్థాయిలో పలువురు ఆమెను అభినందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## హిందువుల జీవించే హక్కును కాలరాస్తున్న బంగ్లాదేశ్



**నెల్లూరు అగ్రికల్చర్, జనవరి 28, ప్రభాతవార్త :** బంగ్లాదేశ్ లో హిందువులే లక్ష్యంగా హత్యలు, మహిళలపై అత్యాచారాలు నానాటికి పెరిగిపోత న్నాయని బీజేపీ నేత మిడతల రమేష్ బుధవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. మైనార్టీలుగా ఉన్న హిందువులను ఆ ప్రభుత్వం అణచివేతకు గురి చేస్తుందని ఆరోపించారు. ప్రొటెక్షన్ అండ్ లయబులిటీ డిటర్మినేషన్ ఆర్డినెన్స్ 2026 ను ప్రస్తుతం బంగ్లాదేశ్ ప్రభుత్వం అమలులోకి తెచ్చింద న్నారు. ఈ ఆర్డినెన్స్ ప్రకారం జులై 2024 లో తిరుగుబాటు పేరుతో జరిగిన అనేక కేసులు రద్దు చేయబోతున్నాయని చెప్పారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉందని ఆందో ళన వ్యక్తం చేశారు. నూత నంగా ప్రవేశపెట్టిన ఈ ఆర్డినెన్స్‌తో హత్యలు, పలు అత్యాచార ఘటనలు దాదాపు 2675 రద్దు కాబో తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ప్రతిపక్ష హసీనా పార్టీ కార్యకర్తలపై, మైనార్టీ హిం దూ క్రిస్టియన్లపై దాడులు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే నెలకొన్న పలు ఘటనల్లో 82 మంది హిందువులు హత్య గావించబడ్డారని వివరించారు. ప్రస్తుత జనవరి నెలలోనే 12 మంది హిం దూ యువ కుల హత్యలు జరిగాయని నూతనంగా తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌తో ఈ కేసులన్నీ రద్దు కాబోతున్నాయన్నారు.

## జగనన్న కాలనీలో కార్డెన్ సెర్చ్



**వెంకటాచలం జనవరి 28 ప్రభాతవార్త :**వెంకటాచలంలోనే జగనన్న కాలనీలో నెల్లూరు గ్రామీణ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జగనన్న కాలనీలో తనిఖీలు నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమతుల్లేని 12 వాహనాలను సీజ్ చేశారు. డిఎస్పీ మాట్లాడుతూ కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానంగా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ వాహనాలకు పత్రాలు సరిగ్గా ఉండాలని ఎలిమెంట్ ధరించి వాహనాలు నలపాలని మద్యం తాగి వాహనాలు నడిపి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో సిఐ సుబ్బారావు కొవ్వూరు సిఐ సుధాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ పరిధిలోని ఎస్ఐలు పరిధిలోనే ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

## బి. చెర్లోపల్లి గ్రామంలో గ్రామస్తులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ



**పొదలకూరు, జనవరి 28, ప్రభాతవార్త :**పొదలకూరు మండలం బి. చెర్లోపల్లి గ్రామంలో జనవరి 26వ తేదీ సోమవారం నిర్వహి ంచిన ఉచిత కంటి వైద్య శిబిర ంలో దృష్టి లోపం ఉన్న వారిని 20 మందిని గుర్తించి వారికి బుధవారం ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు.కోట మండలం విద్యానగర్ గ్రామానికి చెందిన ఎంవి రావు ఫౌండేషన్ నేతృత్వంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో గ్రామ ప్రజలందరూ పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 20 మందికి కంటి లో దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించి వారిని ఎంపిక చేసి వారికి అవసరమైన దగ్గర చూపు, దూరం చూపు దృష్టిలోపం ఉన్నవారికి రమేష్ ఐ కేర్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ రమేష్ సూచించిన మేరకు కంటి అద్దాలు తయారు చేసి బుధవారం కంటి అద్దాలను ఎంవి రావు ఫౌండేషన్ నిర్వాహకులు అందజేయగా వా టిని తోడేరు జడ్‌పిహెచ్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులుకె.వెంకటేశ్వర్లు చేతుల మీదగా ఎంవిరా వు,ఫౌండేషన్ చైర్మన్ ముప్ప వరపు లీలా మోహన్ కృష్ణ,బి.చెర్లోపల్లి ఎంపిపి ప్రాథమిక పాఠశాల ఉపా ధ్యా యులు ఎం.సుధాకర్ రావు చేతుల మీదుగా గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు.కంటి అద్దాలు తీసు కున్నవారికి 50 సబ్సిడీతో ఆ మొత్తాన్ని ఫౌండేషన్ నిర్వాహకులు చెల్లించారు.పొండేషన్ చే స్తున్న సేవలను వారు కొనియాడారు.నిరంతరం ప్రజాసేవకే అంకితమైన ఎంవీ రావు ఫౌండేషన్ నిర్వాహ కులను వారు అభినం దించారు.ఎంవి రావు ఫౌండేషన్ కార్యదర్శి ఎం విజయలక్ష్మి,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల కృష్ణంపల్లి, సర్వరాబాద్ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ



**ఉదయగిరి,జనవరి28,ప్రభాతవార్త:**ఉదయగిరి మండల విద్యా శాఖ అధికారి టి.శ్రీనివాసులు ఆదర్శ ప్రాధమిక పాఠశాల కృష్ణం పల్లి, ప్రాధమిక పాఠశాల సర్వరాబాద్ పాఠశాలలను తనిఖీ చేశా రు. ఈ సందర్బంగా విద్యాశాఖ అధికారి అన్ని తరగతుల విద్యా ర్థుల అభ్యసన పఠన సామర్థ్యాలను పరిశీలించారు. తదుపరి విద్యార్థుల హాజరు శాతం, సాంక్షన్ వర్కింగ్ పోస్టుల వివరాలు, విద్యార్థుల అకాడమిక్ స్టాండర్స్, క్లాస్ రూమ్ అబ్జ ేర్వషన్స్ సకాలంలో సిలబస్ పూర్తి చేశారా లేదా వర్క్‌బుక్ నోట్ బుక్స్, అసెస్మెంట్ బుక్లెట్స్ కరెక్షన్ చేశారా లేదా 75 రోజుల జీఎఫ్ఎల్ఎన్ ప్రణాళిక తరల్ ,డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బయ్య, .జి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను వసూళ్లపై కార్యదర్శులతో సమావేశం



**ఉదయగిరి, జనవరి 28, ప్రభాతవార్త :** మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో ఎస్.మోహన్‌రావు బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. తప్పని సరిగా ఫిబ్రవరి 15 లోపు ఇంటి పన్నులు వసూళ్లు చేయాలని అలా చేయని పక్షంలో ప్రభుత్వ శాఖ పరమైన చర్యలు ఉంటాయని కార్యదర్శులను హెచ్చరించారు. ప్రభుత్వానికి రావాల్సి న ఇంటి పన్ను బకాయిలపై నిర్లక్ష్యం చేయవద్దని తక్షణమే పనిలోకి దిగి వసూళ్లకు శ్రీకారం చుట్టారని ఆయన సూచించారు.

## కళాకారునికి ఆర్ధిక సహాయం అందజేత



**చిల్లకూరు, జనవరి 28, ప్రభాతవార్త :** మండలంలోని పల్లమాల గ్రామానికి చెందిన పండరి భజన కళాకారుడు చెందులూరు రమణ య్యకి అనారోగ్యంతో బాధ పడుతున్న నేపథ్యంలో కళాకారుల అందరూ రూ. 41200 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కళాకారులు ఐక్యమత్యంతో సాటి కళా కారుని ఆదుకోవడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఇదే విధంగా కళాకారులు కలిసి, మెలసి సేవా కార్యక్రమాలు విరివిగా చేస్తామని తెలిపారు. ప్రభుత్వం కళాకా రులని గుర్తించి కళారంగాన్ని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారులు టీవీ కృష్ణ దాసు, చీర్ల శ్రీనయ్య, నోసిన రంగయ్య, జి ప్రభాకర్, పి.శ్రీకాంత్, కె.విజయ్ కుమార్, కళ్యాణ్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ముత్యాలమ్మ జాతరకు దుకాణాలు ఏర్పాటుకు వేలం పాట



**చిల్లకూరు, జనవరి 28, ప్రభాతవార్త :** మార్చి 15వ తేదీ నుండి జరుగు ముత్యాలమ్మ అమ్మవారి జాతరకు సంబంధించి వివిధ రకాల దుకాణాలు ఏర్పాటు చేసుకు నేందుకుగాను బుధవారం ఆలయ చైర్మన్ చిల్లకూరు దశరధ రామిరెడ్డి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేలం పాటలో నిర్వహించగా కొబ్బరి చెక్కలు స్వీకరించేందుకు రెండు లక్షల 55000కి పాడుకోవడం జరిగింది. అదేవిధంగా గుడిపై భక్తులు కానుకల రూపంలో కోడి పిల్లలు, ఎర్రగడ్డలు, మిరియాలు, ధాన్యం సేకరించినందుకు 30000, పాదర్యక్ష భద్రపరిచేందుకు 23000, సిద్దవరం వైపు వాహనాల పార్కింగ్ 26,000, ఈదురు వారి పాలెం వాహనాల పార్కింగ్ 40000 పాటలో జరిగాయి. మిగిలిన టెంకాయలు, పూజా ద్రవ్యాలు, తాత్కాలిక అంగళ్లు, అమ్మవారి ఫోటోలు, డాలర్లు, తలనీలాలు దేవస్థానం ప్రాంగణంలో పుష్పాలు పూలు అమ్ముకునేందుకు సంబంధించిన పాటలు వాయిదా పడ్డాయి సీల్ టెండర్ల ద్వారా నిర్వహించిన పనులు పూర్తిగా తక్కువ టెండర్లు వేసిన వారు దక్కించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ నవీన్ కుమార్, కమిటీ సభ్యులు అన్న ముని శేఖర్, సారంగం రమేష్, బాలాజీ, నాయకులు ఒబ్బాయి శివకుమార్, మేకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్



**గూడూరు, జనవరి 28, ప్రభాతవార్త :** స్థానిక ఒకటవ పట్టణ పరిధిలో ఉన్న నారా యణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ ను పాఠశాల ఏజీఎం రియాజ్ ప్రారం భించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు తులసి మాట్లాడుతూ విద్యార్థులకు చిన్న వయసునుండే చదువుతో పాటు వివిధ రకాల విషయాల పట్ల అవగాహన కల్పించుట కొరకు ఇలాంటి కార్యక్రమాలను మా పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. జంక్ ఫుడ్ కాకుండా ఆరోగ్యకరమైనటువంటి ఫుడ్‌ను విద్యార్థులకు తెలియజేసి వాటి పట్ల ఉపయోగాలను కూడా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులతో పాటు ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొని స్వయంగా వాటి గురించి వివరించారు. ఓవర్ ఆల్ డెవలప్మెంట్ ఆఫ్ స్టూడెంట్ అనే నినాదంతో నారాయణ పాఠశాలలో నిర్వహించబడుతున్నాయన్నారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను వివరించి వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పద్మయ్య, అకడమిక్ డీన్ భవాని, సునీల్, ఉపాధ్యాయులు మల్లికార్జున, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారుల ఫైరింగ్ సాధ



**నెల్లూరు క్రైం, జనవరి 28, ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల నేతృత్వంలో జిల్లాలోని పోలీస్ అధికారులకు వార్షిక ఫైరింగ్ సాధన బుధవారం నెల్లూరు శివార్లలోని పోలీస్ ఫైరింగ్ రేంజ్ ప్రాంతంలో నిర్వహించారు. ఎస్పీతో పాటు అధికారులు పాల్గొని తుపాకీతో లక్ష్యాన్ని గురిపెట్టారు. ఫైరింగ్ రేంజ్‌లో అత్యాధునిక ఆయుధాలతో ఫైరింగ్ నిర్వహిస్తూ, పోలీసు సిబ్బందికి ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులలో ప్రజల, ప్రభుత్వ, ధన-ప్రాణ రక్షణకై పోలీస్ బలగాలు ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలని సూచించారు. ఫైరింగ్ సాధన ద్వారా ఆయుధాల వినియోగంలో మెళకువలు పెంపొందించుకొని, ఉన్న అనుమానాలను పూర్తిగా నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ప్రతి పోలీసు ఫైరింగ్‌లో నైపుణ్యం సాధించి, ఆత్మవిశ్వాసంతో విధులు నిర్వర్తించ గలగాలి అని ఎస్పీ సూచించారు. ప్రతి ఒక్క బుల్లెట్ లక్ష్యానికే చేరే విధంగా క్రమశిక్షణతో శిక్షణ పొందాలని స్పష్టం చేశారు. ఇటువంటి ఫైరింగ్ ప్రాక్టీస్ ద్వారా వృత్తిపరమైన నైపుణ్యాలు మరింత మెరుగవుతాయని, విధుల్లో సమర్థత పెరుగుతుందని తెలిపారు. జిల్లా పోలీస్ బలగాలు శిక్షణ, నైపుణ్యం, క్రమశిక్షణతో ప్రజా భద్రతకు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్ సౌజన్య, నెల్లూరు టౌన్ ఏఎస్‌పి దీక్ష, ఎస్బి, రూరల్, కావలి, ఆత్మకూరు, గూడూరు, ఏఆర్, డిటిసి, డిఎస్పి, ఆర్ఐలు, ఎస్‌బి సిఐలు, టౌన్ సిఐలు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## హార్టికల్చర్ పంటల విలువ జోడింపులో ఈఎల్‌పీ కార్యక్రమం



**ఉదయగిరి, జనవరి 28, ప్రభాతవార్త :** విద్యార్థుల మా ర్కెటింగ్ కేంద్రానికి విశేష స్పందన ఉదయగిరి పట్టణ ంలోని ఎస్ఎంజీఆర్ వ్యవసా య కళాశాలలో బీఎస్సీ నాలు గో సంవత్సరం విద్యా ర్థులు ఎక్స్‌పీరియెన్షియల్ లెర్నింగ్ ప్రోగ్రామ్ ఈఎల్‌పీలో భాగంగా హార్టికల్చర్ పంటల విలువ జోడింపు అంశంపై సమగ్ర ప్రాయోగిక శిక్షణను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు స్వయంగా వివిధ విలువ జోడించి హార్టికల్చర్ ఉత్పత్తులను తయారు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు విలువ జోడింపు సాంకేతికతలు, నాణ్యత నియంత్రణ, ధర నిర్ణయం, వినియోగదారులతో ప్రత్యక్ష పరస్పరం, మార్కెటింగ్ నైపుణ్యాలు అభివృద్ధి చేసుకుంటున్నారని కళాశాల అధికారులు తెలిపారు. ఈ తరహా అనుభవాత్మక విద్య విద్యార్థుల్లో ఉద్యమ శీలతను పెంపొందించి , స్వయం ఉపాధికి బలమైన పునాది వేస్తుందని వారు పేర్కొన్నారు.

## క్రీడలతో మానసిక,శారీరక ఉల్లాసం



**నెల్లూరు,జనవరి28 ప్రభాతవార్తవిద్య :** నిత్యం పని ఒత్తిడితో ఉండే ఉద్యోగులకు క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని ఇస్తాయని నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. బుధవారం నగరంలోనిస్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడా ప్రాంగణంలో ప్రారంభమైన మున్సిపల్ కార్పొరేషన్ సచివాలయ వార్డు ఉద్యోగుల క్రీడా సంబరాల్లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రమంత్రి పొంగూరు నారాయణ సహకారంతో రాష్ట్రంలోనే తొలిసారిగా సచివాలయవార్డు ఉద్యోగుల జేఏసీ ఏర్పాటుచేసి వార్షిక క్రీడోత్సవాలను నిర్వహించటం జరిగిందన్నారు. విధి నిర్వహణలో ఒత్తిడిని తగ్గించుకునేందుకు కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని కోరారు. అనంతరం త్రోబాల్, క్రికెట్ క్రీడలు ఆడి అందరిని ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దామవరపు రాజశేఖర్ , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాత కక్షలతో అన్నదమ్ములపై దాడి ఏడుగురు నిందితుల అరెస్ట్



**నెల్లూరు క్రైమ్, జనవరి 28, ప్రభాతవార్త :** పాత కక్షలు మనసులో పెట్టుకుని అన్నదమ్ములపై దానికి పాల్పడిన ఏడుగురు నిందితులను నెల్లూరు రూరల్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వారిలో ఇద్దరు మైనర్లు ఉండడం గమనార్హం. ఈ సంఘటన వివరాలను రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు బుధవారం రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోడూరుపాడు గ్రామానికి చెందిన ఈదురు సుశాంత్ పదో తరగతి చదువుతున్నాడు. ఈనెల 26వ తేదీ ఉదయం తన అన్న హర్షవర్ధన్‌తో కలిసి సుశాంత్ ఇంటికి వెళుతుండగా కల్తీ కాలనీకి చెందిన కాసు మోహన్, కాసు కళ్యాణ్, బుచ్చిరెడ్డిపాలెం మండలం కొత్త మినగల్లు కు చెందిన కాకాని రాకేష్ అలియాస్ రాఖీ, కోడూరుపాడు గ్రామానికి చెందిన బోడెద్దుల శ్రీనివాసులు, కొలగట్ల ఉమ్మయ్య అలియాస్ ఉమ మరో ఇద్దరు మైనర్లు కలిసి అన్నదమ్ముల ఇద్దరిపై పాత కక్షలు మనసులో పెట్టుకుని మారణాయుధాలతో దాడి చేశారు. అడ్డు వచ్చిన వారిపై కూడా విచక్షణారహితంగాదాడి చేయబోవటంతో పాటు ఆ ప్రాంతంలో అలజడి సృష్టించారు. చుట్టుపక్కల వారు సమీపానికి చేరుకునే లాగా అక్కడనుండి పరారీ అయ్యారు. బాధితుడు సుశాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్న నెల్లూరు రూరల్ పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. రూరల్ మండలం అశోక్ నగర్ సమీపంలో నిందితులను బుధవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి దానికి ఉపయోగించిన ఆయుధాలు, రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన సీఐ గుంజి వేణుతో పాటు ఇతర స్టేషన్ సిబ్బందిని ఎస్పీ రివార్డుల కోసం సిఫార్సు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.

## గంజాయి విక్రయ ముఠా అరెస్ట్

### - 6.6 కిలోల గంజాయి స్వాధీనం



**నెల్లూరు క్రైమ్, జనవరి 28, ప్రభాతవార్త :** గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల తీసుకుంటున్న పటి ష్టమైన చర్యల్లో భాగంగా బుధవారం వేదాయ పాలెం పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి విక్రయానికి సిద్ధంగా ఉంచి న గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనకు సబంధించిన వివరాలను నగర ఏఎస్పి దీక్ష బుధవారం వేదాయపాలెం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆమె తెలిపిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నగరంలో గంజాయి విక్రయాలను అడ్డుకోవడమే లక్ష్యంగా పోలీసు సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో భాగంగా స్థానిక వైయస్సార్ నగర్ లోని ఓ ఇంటిపై వేదయపాలెం సిఐ కె. శ్రీనివాసరావు నేతృత్వంలో సిబ్బంది దాడులు నిర్వహించారు. ఆ ఇంట్లో అప్పటికే విక్రయాలకు గంజాయిని ప్యాకెట్ల రూపంలో సిద్ధం చేసి ఉన్న ముగ్గురు ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. వైయస్సార్ నగర్‌కు చెందిన ఆరవ ఓంరేష్, సయ్యద్ లియాకత్ అలీ, కపాడిపాలెంకు చెందిన ఊట్ల జాన్ వెస్లీలు ముఠాగా ఏర్పడి గంజాయి విక్రయాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. వారి వద్ద విక్రయానికి సిద్ధంగా ఉంచిన 6.600 కిలోల గంజాయిని గుర్తించి, తహసిల్దార్ సమక్షంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి కోర్టుల హాజరు పరుస్తున్నట్లు ఏఎస్పీ తెలిపారు. ఈ కేసులో ప్రతిభ ఘనపరిచిన స్థానిక సీఐ కే శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ జిలాని, కానిస్టేబుల్ రాజు కిషోర్, వెంకట్ రామ్, శ్రీనివాసులు, గురు మహేష్, నాగరాజులను ఏఎస్పి అభినందించారు.

## కావల్ రెడ్డి వెంకట రమణారెడ్డి పెద్దకర్మ



**తోటపల్లి గూడూరు, జనవరి 28, ప్రభాతవార్త :** మండలంలోని కోడూరు మాజీ సర్పంచ్ కొత్త కోడూరు గ్రామానికి చెందిన కావల్ రెడ్డి వెంకట రమణారెడ్డి పెద్దకర్మ బుధవారం ఉదయం గ్రామ ంలోని వారి స్వగృహంలో భక్తిశ్రద్ధలతో నిర్వపి ంచారు. ఈ కార్యక్రమాన్ని ఆయన కుమారులు కావల్ రెడ్డి నరేందర్ నాథ్ రెడ్డి, దువ్వూరు సురేంద్రనాథ్ రెడ్డి (అడ్వకేట్) ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కావల్ రెడ్డి సోదరులు కలిసిమెలిసి ఐక్యంగా పాల్గొని కుటుంబ ఐక్యతను చాటారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి పలువురు అధికారులు, రాజకీయ నాయకులు హాజరయ్యారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత ఆనం విజయకుమార్ రెడ్డి,మాజీ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తదితర ప్రముఖులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ బ్యాంక్ చైర్మన్ కావల్ రెడ్డి హరిచంద్ర రెడ్డి,రంగారెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, దిలీప్ రెడ్డి, కావల్ రెడ్డి సోదరులు కుమార్తె - అల్లుడు, కోడళ్ళు, మనుమలు, మనుమరాండ్రు, పాల్గొన్నారు.

## వక్త 2026 పోస్టర్ల ఆవిష్కరణ



**ఉదయగిరి, జనవరి 28, ప్రభాతవార్త :** జనవిజ్ఞాన వేదిక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత 37 సంవత్సరాల నుండి విద్య వైద్య ఆరోగ్యం పర్యావరణం వ్యవసాయం మహిళ సాధికారిక మొదలగు విభిన్న రంగాలలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందింది. బుధవారం వక్త 2026 పోస్టర్‌ను స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో ఆవిష్కరించారు. విద్యార్థినీ, విద్యార్థులు ప్రస్తుతం విద్యాబుద్దులతో పాటు చక్కగా మాట్లాడగలగడం మారుతున్న ప్రపంచ మానవ వనరుల అవసరాలలో అత్యంత ఆవశ్యకత ఉంది. వక్త అనే బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని జన విజ్ఞాన వేదిక నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వక్త 2026 పోస్టర్లను మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి-2 తోట శ్రీనివాసరావు, వేణు నర్సింగ్ హోమ్ అధినేత ఉదయగిరి జిల్లా సాధన కమిటీ అధ్యక్షులు డాక్టర్ కడియాల వేణుగోపాల్, జనవిజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు షేక్ దస్తగిరి అహ్మద్ మండల జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు గాజుల మున్నా, మండల విద్యా వనరుల కేంద్రం కంప్యూటర్ ఆపరేటర్లు షేక్ అలీమ్, సీఆర్‌పీ సిద్దయ్య, ప్రధానోపాధ్యాయులు షేక్ షబ్బీర్ పోస్టర్లు ఆవిష్కరించారు.

## పాదయాత్రకు మూడేళ్లు- చెంచల బాబు యాదవ్



**ఉదయగిరి, జనవరి 28, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టి మూడు సంవత్సరాలు అయిందని ఈ పాదయాత్ర చారిత్రాత్మకమైందని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పుణ్యబోయిన చెంచల బాబు యాదవ్ అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ నారా లోకేష్ బాబు కుప్పం నుంచి విశాఖపట్నం వరకు సుమారు 3300 కిలోమీటర్లు ప్రజల మధ్యలో ప్రజా సమస్యలు పరిశీలిస్తూ తెలుసుకుంటూ పాదయాత్ర చేయటం చారిత్రాత్మకమని అభినందనీయమని అన్నారు. పాదయాత్రలో తాను ఇచ్చిన హామీలన్నీ కూడా పూర్తి చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. విద్యాశాఖలో వినూత్నమైన మార్పులు చేపట్టి కార్పొరేట్ స్కూల్స్ కాలేజీ కంటే దీటుగా ప్రభుత్వ రంగ పాఠశాలలను నడుపుతున్నారని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పన దిశగా వివిధ రకాల కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారని , ఆ చర్చలు కూడా సఫలీకృతం అయ్యాయని తడ నుంచి విశాఖపట్నం వరకు అనేక రకాల కంపెనీలు నెలకొల్పి లక్షలాది మంది యువతకు ఉద్యోగాలు ఇవ్వడానికి ముందుకు వెళ్తున్నారని ఆయన అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రకు లోకేష్‌బాబు పాదయాత్రకు చాలా వ్యత్యాసం ఉందని జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర ప్రతి శనివారం ఆదివారం విరామం తీసుకునే వారని కారణం ఏమిటంటే కోర్టుకు వెళ్లి హాజరు కావాల్సి న పరిస్థితి ఉండేదని, కానీ లోకేష్‌బాబు కడిగిన ముత్యంలా పాదయాత్ర కొనసాగిస్తూ ప్రజలతో మమేకమయ్యాడని ఎలాంటి కేసులు గాని, ఆరోపణలు గాని లేకుండా స్వచ్ఛమైన నాయకుడిగా ప్రజల మధ్యలో నుంచి పుట్టుకు వచ్చాడని అన్నారు. గత ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు అవంతరాలు చేపట్టిన ఎన్ని సెక్షన్లు ప్రయోగించిన యువగళం పాదయాత్ర మాత్రం ఆపకుండా పూర్తి చేశారని అలాంటి నాయకత్వంలో రాష్ట్రంలోని యువత ఖచ్చితంగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. కూటమి ప్రభ్వుంలో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందని ప్రపంచ దృష్టి ఈ రోజు అమరావతి పైనే ఉందని ఆయన పేర్కొ న్నారు

## కండలేరులో 59.700 టీయంసీల నీటిమట్టం



**కండలేరుడ్యాం (రాపూరు) ,జనవరి 28 ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జళాశయంలో బుదవారం ఉదయానికి 59.700 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. సోమశిల, కండలేరు వరద కాలువ ద్వారా 500 క్యూసెక్కుల నీరు జళాశయంలోకి వస్తుండగా జళాశయం నుండి హైలెవల్ కెనాల్ ద్వారా 175 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్ ద్వారా 300 క్యూసెక్కులు,కండలేరు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 1840 క్యూసెక్కుల చొప్పున మొత్తం 2315 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు. .

## మెకానికల్ ఇంజనీర్లకు మంచి భవిష్యత్




**కోట, జనవరి 28 ప్రభాతవార్త :** మెకానికల్ ఇంజనీర్లకు మంచి భవిష్యత్ ఉందని, ఆ దిశగా విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను ఎప్పటికప్పుడు పెంపొందించుకోవాలని స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్ ఉప డీన్ డాక్టర్ రితేష్ భట్ అన్నారు. బుధవారం కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో తరగతి గదుల నుంచి షాప్ ఫ్లోర్ వరకు మెకానికల్ ఇంజినీరింగ్ అనే అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాకేష్, శ్రీసిటీ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ డిప్యూటీ మేనేజర్ మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు పరిశ్రమలు స్థాపించాలంటే వారికి ఉండాల్సిన స్కిల్స్‌పై వివరించారు. వైట్ కాలర్ ఉద్యోగాలు స్వీకరించే ముందు బ్లూ కాలర్ పనులపై అవగాహన కలిగి ఉండటం ఎంతో ముఖ్యమన్నారు. షాప్ ఫ్లోర్‌లో పనిచేసే సమయంలో వత్తిపరమైన నడవడిక, నైతిక విలువలు, భవిష్యత్‌లో మెకానికల్ విద్యార్థులకు పునాది వంటిదన్నారు. పరిశ్రమల్లో ప్రవేశస్థాయిలో ఉద్యోగాలు పొందాలంటే ఇంజినీరింగ్, డ్రాయింగ్, జియో మాట్రిక్, డైమెన్షనింగ్ అండ్ టాలరెన్సింగ్, మెట్రాలజీ, మానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ వంటి సబ్జెక్టులపై అవగాహన ఉండాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. అనంతరం కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఒక ఆలోచనతో వారి భవిష్యత్‌నే బంగారు బాటలు మలుచుకోవచ్చన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక, వృత్తిపరమైన నైపుణ్యాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ కిషందర్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పి.శ్రీహరిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకు మెరుగైన సేవలు అందించండి



**నెల్లూరు, జనవరి 28, ప్రభాతవార్త -వైద్యం :** కుష్టు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి, వ్యాధిగ్రస్తులకు తగు విధమైన చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి ఎస్‌కే ఖాదర్ వలి సూచించారు. బుధవారం నెల్లూరులోని డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో కుష్టు వ్యాధి నిర్మూలనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు జరిగే స్పర్శ కార్యక్రమం గ్రామ స్థాయిలో జరగాలని వైద్యులు,సిబ్బందిని ఆదేశించారు. ప్రతి నెల 11వ తేదీన అంగవైకల్యం ఉన్న వ్యాధిగ్రస్తులకు పీఓడీ క్యాంపును, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించాలన్నారు. అవసరమైన రోగులకు ఎంసీఆర్ చెప్పులు అందించాలని సూచించారు. కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ న్యూక్లియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేంద్రబాబు, టీహెచ్ వార్డ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శాలిని, ఫిజియోథెరపిస్ట్ నరసింహులు, డీపీఎంఒలు, డీఎఫ్ఐటీ ఏవో సతీష్ మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ గడుపూటి నారాయణస్వామిని కలిసిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా



**నెల్లూరు, జనవరి 28, ప్రభాతవార్త -వైద్యం :** నెల్లూరు జిల్లాలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా 200 ట్రై సైకిళ్లు తయారు చేసి అర్హులైన దివ్యాంగులకు అందించమని రాష్ట్ర ప్రభుత్వం సుమారు 14 లక్షల రూపాయల నిధులను విడుదల చేసింది. కానీ సకాలంలో ఆ నిధులను ఉపయోగించకపోవడంతో అవి వెనక్కి వెళ్ళిపోయాయి. దీనిపై పలుమార్లు నెల్లూరు జిల్లా దివ్యాంగు లకార్పొరేషన్ జిల్లా మేనేజర్‌ని కలిసి వినతిపత్రం ఇచ్చిన పట్టించుకోకపోవడంతో ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్‌ని బుధవారం కలిసి వివరంగా జరిగిన విషయం చెప్పడంతో ప్రభుత్వం దృష్టికి పై విషయాలను తీసుకెళ్లి వెంటనే ఆ నిధులను విడుదల చేపించే విధంగా చర్యలు తీసుకుంటారని హామీ ఇవ్వడం జరిగింది.

## ప్రమాదవశాత్తు మిద్దెపై నుండి జారిపడిన ఆశా వాలంటీర్

**వింజమూరు, జనవరి 28, ప్రభాతవార్త :** వింజమూరు మండలం శంఖవరం గ్రామానికి చెందిన ఆశా వాలంటీర్ లెక్కల వెంకటలక్ష్మీ ప్రమాదశాత్తు మిద్దె పై నుండి జారి పడి గాయాల పాలైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. వెంకటలక్ష్మీ తన మిద్దె పైకి వెళ్లి కూరకు అవసరమైన కరివేపాకును కోస్తున్న క్రమంలో పిట్టగోడ ఒక్క సారిగా కూలడంతో దాంతో పాటుగా వెంకటలక్ష్మీ కూడా మిద్దెపై నుండి పడిపోయింది. దాంతో పాటుగా పిట్టగోడపై ఉన్న ఇటుక ఆమె మీద పడడంతో వెన్నుపూస బలంగా గాయపడింది. దాంతో వింజమూరులో ప్రైవేటు వైద్యశాలకు తరలించి మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు.

## వెలిగండ్లలో వ్యక్తి అనుమాన మృతి



**కలిగిరి,జనవరి28, ప్రభాతవార్త;** కొండాపురం మండలం వెలిగండ్లగ్రామంకి చెందిన కొండయ్య అనేవ్యక్తి అనుమాన స్పదంగా మృతిచెందారు.ఇదేవిషయమై కలిగిరి సర్కిల్ ఇనస్పెక్టర్ వెంకట నారాయణ 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ గత నాలుగురోజులు క్రితం మండలంలోని ఎర్రబల్లి బ్రాందీషాపువద్ద వెలిగ ండ్లకు చెందిన సుదాకర్ మన్నవరపల్లికి చెందిన నరేష్‌ల మద్యన గొడవలు జరిగాయని ఆగొడవలు అప్పటికి గొడవసర్దు బాటైనాయన్నారు.ఇదేవిషయమై సుదాకర్ ఆయన తండ్రి కొండయ్యతో కలసి మరుస టిరోజు ఇంటికి వెళ్లి గొడవకు దిగి వచ్చే క్రమంలోచాతిలో నొప్పిరావడం రావడం జరిగిందన్నారు. అనంతరం వైద్య శాలకు తరలిస్తుండగా మృతి చెందినట్లు 100కి పిర్యాదు రావడం జరిగిందన్నారు.విషయం తెలుసుకున్న సిబ్బందితో తాము వెళ్లి చూడగా కొండయ్య మృతి ఎంది ఉన్నాడని కేసు నమోదు చేసి బాడీని పోష్టుమార్టంపంపడం జరిగిందని సిఐ తెలిపారు.

### కుటుంబ జీవన ప్రమాణాలు మెరుగు పరచుకొనేందుకు మహిళలు

### ముందుకురావాలి యంపిడిఓ ఆదినారాయణ



**కలిగిరి, జనవరి28, ప్రభాతవార్త;** కుటుంభ జీవన ప్రమాణాలకు మెరుగు పరుచుకునేందుకు మహిళలు ముందుకు రావాలని కొండాపురంమండల యంపిడిఓ ఆదినారాయణ తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన కొండాపురంలో వెలుగు సబ్యురాలు నర్రా గోవిదమ్మకురు. 50,000ల రూపాయల విలువచేసే ఎగ్ కార్డు బాక్సు ను అంద జేశారు.యన్ఇసిసి వారి సహకారంతో రు. 50వేలరూపాయల విలువ చేసే ఎగ్ బాక్స్ ను గోవిందమ్మకు ఉచితముగా అందజేయడం జరిగింది.కొండాపురం మండల టిడిపి కన్వీనర్ పోలి నేని చంద్రబాబు నాయుడు, గ్రామ సర్పంచి బద్దపూడి మాచర్ల ఎగ్‌కార్డు బాక్సు ను ప్రారంబించారు. అనంతరం జరిగిన సమావేశంలో యంపిడిఓ మాట్లాడుతూఈ బాక్సు ను అందుకున్న సబ్యులు 5 సంవత్స రాలపాటు యన్ఇసిసి వారి ఆదీనంలోనే వ్యాపారం చేయాల్సి ఉంటుందన్నారు.కంపెనీ నిబంద నలకు లోబడే వ్యాపారం నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఏపియం కాంతారావు మాట్లాడుతూ మహిళల ను ముందుకు తీసుకు పోయే విషయంలో వెలుగుకార్యాలయం పనిచేస్తూ ఇలాంటి కార్యక్ర మాలను చేయ దం జరుగుతుందన్నారు. కంపెనీ ప్రతినిదులు మాట్లాడుతూగుడ్డు దాని ప్రాఆముక్యతను తెలియ జేసేందుకే కంపెనీ ఇలాంటి ప్రచారాలు చేపట్టిందన్నారు. ప్రతిఒక్కరూ గుడ్డు తినాలి.ప్రజలకు గుడ్డుయొక్క ప్రాముక్య తతెలియజేయడమే కంపెనీ ఉద్దేశ్య మన్నారు .ఈకార్యక్రమంలోటిడిపి క్లష్టర్ ఇన్చార్జీ పోలినేని రమేష్,తెలుగు యువత అధ్యక్షులుదాసరి అశోక్,గ్రామ కమిటీ అధ్యక్షులు చిమ్మిలి రాంబాబు,దామావంశీ వెలుగు శిబ్బంది లక్ష్మీనరసయ్యతదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతు సేవా కేంద్రాలలో కలవండి



**సీతారామపురం జనవరి 28 ప్రభాతవార్త :** యూరియా కొరత నుండి సీతారామపురం మండల రైతులను ఆదుకునేందుకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ డిసిపిబి చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డిల సహకారంతో గురువారం సీతారామపురం మండలంలోని పట్టులేటిపల్లి రైతు సేవాకేంద్రం సీతారామపురం లోని సొసైటీ కార్యాలయం బసినేని పల్లిలోని రైతు సేవా కేంద్రాలలోరైతులకు సబ్సిడీలో యూరియా అందుబాటులో ఉందని సొసైటీ అధ్యక్షులు సోమన బోయిన రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కున్నారు.ఒక్కొక్క రైతు సేవా కేంద్రానికి 4 వందల బస్తాల చొప్పున యూరియా అందుబాటులో ఉందన్నారు. యూరియా కావలసిన ఆయా ప్రాంతాల రైతులు ఆయా పరిధిలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని అన్నారు .రైతు యొక్క పట్టా పాసు బుక్ ఆధార్‌కార్డు జెరాక్సెలతో రైతు సేవా కేంద్రం సిబ్బందిని కలిసి సబ్సిడిలో యూరియాని పొందవచ్చునని అన్నారు.

### వార్తకు స్పందన

## జర మస్తుగా ఉంది సమాచారం బోర్డు


సమాచార హక్కు చట్టం- 2005

7093172137

7207487117

9000661023

**కొడవలూరు,జనవరి 28 ప్రభాతవార్త:** మండలంలోని నార్త్ రాజుపాలెం సచివాలయం కు ఏర్పాటుచేసిన సమాచార హక్కు చట్టం బోర్డు విషయమై " జర మస్తుగా ఉంది సమాచారం బోర్డు " కథనం ( ప్రభాతవార్త )లో బుధవారం ప్రచురిం చడంతో మండల అధికారులు స్పందించి సమాచార బోర్డు, అధికారుల పేర్లు మార్చడం జరిగింది. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసి (ప్రభాతవార్త)ను అభినందించారు

## ప్రతి రైతు ఫార్మా రిజిస్ట్రేషన్ తప్పనిసరి



**కోవూరు,జనవరి 28ప్రభాతవార్త :** వ్యవసాయం సాగు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత అన్నారు. కోవూరు మండలం వేగూరు, లేగుంటపాడు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫార్మా రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత రైతులకు 11 నెంబర్ల యూనిక్ ఐడీ వస్తుందన్నారు. ముఖ్యంగా ప్రతి రైతు ఈ-పంట నమోదు తప్పక చేయించుకోవాలన్నారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ సూచించిన మేరకు ఎరువులు, పురుగుమందులను వాడుకోవాలన్నారు. ఈ పంట నమోదు చేసుకోకపోతే ధాన్యం అమ్మకాల విషయంలో ఇబ్బందులు పడే పరిస్థితి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి టి. రజని, గ్రామ వ్యవసాయ సహాయకులు కళ్యాణి, మౌనిక, కీర్తన, రైతులు ఉన్నారు.

## తహశీల్దార్ శ్రావణ్‌కుమార్‌ని సత్కరించిన గౌడసంఘం నేతలు



**కావలి, జనవరి 28 ప్రభాతవార్త :** కావలి తహశీల్దార్ పి.శ్రావణ్‌కుమార్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ తహశీల్దార్‌గా జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్ల చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన సందర్భంగా బుధవారం తహశీల్దార్ కార్యాలయం నందు కావలి డివిజన్ గౌడ సంఘం నేతలు అయనను మర్యాదపూర్వకంగా కలసి పూలబొకేలు అందజేసి దుశ్శాలవాలతో పూల మాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం స్వీట్లు పంచిపెట్టి సంతోషం వ్యక్తం చేశారు. ఆయన రానున్న రోజుల్లో మరెన్నో పదోన్నతులు పొందాలని గౌడసంఘం నేతలు కోరారు. ఈకార్యక్రమంలో కావలి డివిజన్ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పాల శ్రీనివాసులు గౌడ్, గౌడ సంఘం నేతలు కోసూరి వెంకటేశ్వర్లుగౌడ్, మక్కి శ్రీహరిగౌడ్, మొర్ల తిరుపతి స్వామిగౌడ్, గుడిపల్లి వెంకయ్యగౌడ్, తదితర గౌడ్ సంఘం నేతలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై మరింత అవగాహన అవసరం



**కోవూరు,జనవరి 28ప్రభాతవార్త :** పాడి రైతులు ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని వేగూరు పశు వైద్యులు డాక్టర్ సుష్మ తెలిపారు. కోవూరు మండలం చెర్లోపాలెం గ్రామ రైతు భరోసా కేంద్రం ప్రాంగణంలో బుధవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ అధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 31 వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పాడి రైతులకు ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పశు సహాయకులు, రైతులు ఉన్నారు.

## మంచినీటి సరఫరా పైప్‌లైన్ ఏర్పాట్ల పరిశీలన



**కావలి, జనవరి 28 ప్రభాతవార్త :** కావలి పురపాలక సంఘ పరదిలోని 15వ వార్డు ముసునూరునందు మంచినీరు సరఫరా సదుపాయం కొరకు పైప్‌లైన్ ఏర్పాటుకు మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ వారి ఇంజనీరింగ్ సిబ్బందితో కలసి బుధవారం పరిశీలించి తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యరకమంలో మున్సిపల్ డిఈ సాయిరాం, పురపాలక సంఘం సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## నేడు భీష్మ ఏకాదశి పర్వదినం



**కోవూరు,జనవరి 28ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో గురువారం భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆలయంలో ఆయన మాట్లాడుతూ శ్రీరామ భక్త బృందం సహకారంతో భీష్మ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు, ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఈసందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## పశు వైద్య శిబిరం విజయవంతం



**కోవూరు,జనవరి 28ప్రభాతవార్త :** కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో బుధవారం లేగుంటపాడు పశు వైద్యులు డాక్టర్ షాబానా ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాడి రైతులు తప్పకుండా పశు వైద్య పథకంలో చేరితే అవి వారికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గేదెల్లో, గొర్రెల్లో మేకల్లో ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులకు సంబంధిత రైతులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా 510 గేదెలకు, 315 గొర్రెలకు నట్టల నివారణ మందులను, 300 గొర్రెలకు , 500 కోళ్లకు తెగులు టీకాలను ఈ సందర్భంగా వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జేవీవో షేక్. ఆరీఫ్ బాషా, వీఏ ఎస్‌కే కరిముల్లా, పశు సహాయకులు, రైతులు ఉన్నారు.

## పట్టుదలతో విజయాలు మీ సొంతం



**కోవూరు,జనవరి 28ప్రభాతవార్త :** పదవ తరగతి విద్యార్థులు పట్టుదల పట్టి చదివితే విజయాలు మీ సొంతం అవుతాయని ప్రదానోపాధ్యాయులు సోఫియా కిరణ్మయి అన్నారు. కోవూరులోని పీఆర్‌ఎన్ బాలికోన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు బలవర్ధకమైన పౌష్టికాహారం తన సొంత నిధులతో సైన్స్ ఉపాధ్యాయులు అందించారు. ఈ సందర్భంగావిద్యార్థులు ఉపాధ్యాయులు ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రదానోపాధ్యాయులు సోఫియా కిరణ్మయిమాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఈ వంద రోజుల ప్రణాళికను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు కూడా తమ బిడ్డలను ఈ ప్రణాళిక పూర్తయ్యేంత వరకు పాఠశాలకు పంపేలా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

## మిత్రుల జ్ఞాపకార్థం టోర్నమెంటు నిర్వహించడం అభినందనీయం



**కావలి, జనవరి 28 ప్రభాతవార్త :** మిత్రుల జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్‌లను నిర్వహించడం అభినందనీయమని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలియజేశారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో కావలి ఎంసిసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కిపిఎబి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం ఎమ్మెల్యే టాస్ వేసి ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకుని వారితో కలసి సరదాగా క్రికెట్ ఆడుతూ ఉత్సాహం నింపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో ప్రతిబావంతులైన క్రీడాకారులకు ఎలాంటి కొదవలేదని తెలిపారు. ముగ్గురు మిత్రుల మరణానంతరం వారి స్మారకార్థంగా ప్రతి సంవత్సరం టోర్నమెంటు నిర్వహించడం గొప్ప సాంప్రదాయమని కొనియాడారు. నేటిరోజుల్లో తండ్రి ఇచ్చిన ఆస్తులను అనుభవిస్తూ తండ్రిని కూడా ఏడాదికి ఒక్కసారి గుర్తు చేసుకోని పరిస్థితులు ఉన్నాయని, అలాంటి సమయంలో మిత్రుల కోసం ఆర్ధికంగా వెచ్చించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మిత్రబృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. కావలిలో కోచింగ్ సదుపాయాలు అందుబాటులో ఉండి యువతకు శిక్షణ అందిస్తున్నారని అలాగే గ్రామీణ ప్రాంతాల్లో గురువులు లేకపోయినా స్వయంగా సాదన చేసి అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా ఆటగాళ్ళు రాణించడం ప్రశంసనీయమన్నారు. క్రీడాకారులు ఇంకా మరింత కృషి చేసి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, టిడిపి కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, 10వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ వల్లేరి వెంకటకిరణ్ కుమార్; మేడికొండ సుకుమార్, ఎల్లంటి వెంకటేశ్వరులు, ఆత్మకూరు నాగలక్ష్మి, మస్తాన్‌తో పాటు నిర్వాహకులు షేక్ ఇలియాజ్, అబ్దుల్ హాఫీజ్, నవీద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరెడ్డిపాలెంలో పశు ఆరోగ్య శిబిరం డాక్టర్ ప్రీతి



**విడవలూరు,జనవరి28 ప్రభాతవార్త:** మండలంలో వెంకటరెడ్డి పాలెం గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం డాక్టర్. ప్రీతి సాలొమోన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ శిబిరాల్లో పాడి పశువులకు పరీక్షలు, గొర్రెలకు, కోళ్లకు వ్యాధి నిరోధిక టీకాలువేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ ప్రీతి రైతులతో మాట్లాడుతూ పశువులు, గొర్రెలు,మేకలు, లేగ దూడలు నట్టల నివారణ మందును ఉచితంగా అందిస్తున్నాం రైతులు వినియోగించుకోవాలని తెలిపారు.వ్యాధులు పట్ల గమనిస్తూ పశు వైద్యాధికారుల సలహాలను పొంది వ్యాధి నివారణకు మందులు వాడుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వి ఎల్ ఓ కృష్ణంరాజు, ఎల్ ఎస్ ఏ ఎస్.కె షరీనా, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వన్ మంత్ వన్ విలేజ్ సభకు 2అర్జీలు




**విడవలూరు,జనవరి 28 ప్రభాతవార్త:** మండలంలోని వావిళ్ళ గ్రామ సచివాలయంలో వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్ కార్యక్రమంలో భాగంగా నాలుగవ పరిశీలన గ్రామ సభ కార్యక్రమం స్థానిక తహశీల్దార్ కె. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగిన గ్రామసభకు రైతుల వద్ద నుండి 2అర్జీలు భూ విస్తరణం సరిచేయాలని వచ్చినవి వాటిని మండల, గ్రామస్థాయి సర్వేయర్లకు తెలియపరచి సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అబ్దుల్ సలాం, వీఆర్వో కుమార్ ,రైతులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్‌వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు ఘనసన్మానం



**కోట, జనవరి 28 ప్రభాతవార్త :** కోట మండల తహశీల్దార్ కె.జయజయరావును ఆర్‌వి ఫౌండేషన్ సంస్థ చైర్మన్ వెంకటకృష్ణయ్య ఘనంగా సన్మానించారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ సేవా పురస్కారం తహశీల్దార్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆర్‌వి ఫౌండేషన్ చైర్మన్ వెంకటకృష్ణయ్య మాట్లాడుతూ కోట మండలంలోని ప్రజలకు విశిష్ట సేవలు అందించినందుకు గాను జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా తహశీల్దార్ జయజయరావు ప్రశంసాపత్రం అందుకోవడం అభినందనీయమన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం పట్ల ఆయన ఎంతో ఓర్పుతో వ్యవహరిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను బకాయిలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి



**కోవూరు,జనవరి 28ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని పంచాయతీల్లో ఇంటి పన్ను బకాయిలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందరంలో బుధవారం మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు బిల్ కలెక్టర్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు మండలంలో ఇంటి పన్ను 4 కోట్ల 90 లక్షలు వసూలు చేయాల్సి ఉండగా. ప్రస్తుతానికి 84 లక్షలు మాత్రమే వసూలు చేసి ఉన్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఫిబ్రవరి 15వ తేది లోగా నూరుశాతం ఇంటి పన్నులు వసూలు చేసేలా పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్‌లు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు ఉన్నారు.

## పాస్‌పుస్తకాలు సరిచేసుకునే అవకాశం సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు,జనవరి 28ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇటీవల కాలంలో రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను కోవూరు మండలంలో 6 వేల వరకు ఇవ్వడం జరిగిందని ఇన్‌చార్జి తహసీల్దార్ మురళి తెలిపారు. ఈ మేరకు బుధవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన ఈ కొత్త పాస్ పుస్తకాల్లో 500 పాస్ పుస్తకాల వరకు చిన్నచిన్న తప్పిదాలు ఉన్నందువలన వాటిని తిరిగి సరిచేసుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తప్పిదాలు పడిన పాసు పుస్తకాలు గల రైతులు సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారిని కలిసి తప్పిదాలను సరిచేసుకోవాలన్నారు. ఈ మొత్తం పూర్తయిన తర్వాత రైతులకు రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలను ఎటువంటి తప్పిదాలు జరగకుండా ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు.

## ప్రభుత్వ రాయితీని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**జోరేపల్లి(రాపూరు),జనవరి28ప్రభాతవార్త :** రాష్ట ప్రభుత్వం పశువులు వున్న రైతులకు ఇస్తున్న వివిద రాయితీలను రైతులు వినియోగించు కోవాలని రాపూరు సొసైటీ బ్యాంకు అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి కోరారు. బుదవారం రాపూరు మండలంని జోరేపల్లి, వీరాయపాళెం గ్రామాలలో పశుఆరోగ్య శిబిరా లను వైద్యాధికారి డాక్టర్ సుప్రజ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ పశువైద్య శిబిరాలలో 51 పెద్ద పశువులకు, 1200 జీవాలకు నట్టల నివారణా మందులు వేశారు. గోర్రెల్లో షిప్ ఫాక్స్ వ్యాక్సిన మరియు 600 కోళ్ళకు తెగులు నివరణా మందులు వేశారు. ఎస్ఎస్ఎస్ సెమెన్‌ను పెయ్యిదూడలు మాత్రమే పుట్టే ఇంజక్షన్‌పై రైతులకు అవగాహన కల్పించారు. చలికాలంలో గొర్రెపిల్లలలో మరియు మేక పిల్లలో వచ్చే నిమోమినియా వ్యాధిని గూర్చి రైతులకు వివరించారు. పశువులకు పిల్లలు పుట్టిన వెంటనే వాటికి అరగంల లోపు ముర్రుపాలు తాగిం చాలని, రాత్రి వేళల్లో వేడి వాతావరణం వుండేలా మంట లేదా పట్టలు పరచడం వంటి జాగ్రత్తలను పాటించాలని డాక్టర్ సుప్రజ కోరారు. ఈ వైద్య శిబిరంలో జూనియర్ వెటర్నరి అధికారి రవి, పశుసంవర్ధక శాఖ సహాయకులు అఖిల్, సుప్రజ, గోపాల మిత్ర బండి పెంచల రెడ్డి, పలువురు రైతులు తదితంరులున్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన భూలోకం విజయ్‌కుమార్



**కొడవలూరు, జనవరి 28ప్రభాతవార్త:** నూతనంగా ఎన్నికైన పార్లమెంటరీ కమిటీ సభ్యులకు మంగళగిరిలో వర్క్ షాప్ శిక్షణ తరగతులో పాల్గొన్న రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి లోకేష్ ను కొడవలూరు మండలం యల్లయపాలెం గ్రామానికి చెందిన నెల్లూరు పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ భూలోకం విజయకుమార్ మర్యాదపూ ర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.విజయ్ కుమార్ మాట్లాడుతూ తమకు అప్పగించిన బాధ్యతల పట్ల సవినయంగా పనిచేస్తూ పార్టీ బలోపేతం కోసం ప్రజల మధ్యలో ఉండి కృషి చేస్తానని ఆయన అన్నారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికల మేనిఫెస్టో హామీల అమల కోసం పోరుబాట

**కావలి, జనవరి 28 ప్రభాతవార్త :** ఎన్నికల మేనిఫెస్టో హామీల అమలు కోసం ఎస్టీయూ ఆధ్వర్యంలో పోరుబాట నిర్వహిస్తున్నట్లు ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎం.సుదర్శన్, ప్రధాన కార్యదర్శి నరసింహం బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు కూటమి ప్రభుత్వం కొలువుదీరి 20నెలలు కావస్తున్నా ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ఇచ్చిన హామీలు అమలు కాని సందర్భంగా వాటి అమలు కోసం దశలవారీగా పోరాటానికి పిలుపునిచ్చామని తెలియజేశారు. ముందుగా ఉద్యమ కార్యాచరణను తెలియజేయడం జరిగిందన్నారు. మొదటి దశగా జనవరి 30న మండల తహశీల్దార్‌కు వినతిపత్రాలు సమర్పించడం జరుగుతుందన్నారు. రెండవ దశలో ఫిబ్రవరి 10న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. మూడవ దశలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఫిబ్రవరి 25న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

## సుధాకర్ ఉత్తర క్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**బిట్రగుంట జనవరి28ప్రభాతవార్త:** బోగోలు రాజ వీధిలోని బచ్చు సుధాకర్ ఉత్తర క్రియల్లో బుధవారం కావలి ఎమ్మెల్యే దగ్గు మాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొని సుధాకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల ర్పిం చారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట టిడిపి మండల కన్వీనర్ ఎం. నాగేశ్వరరావు, నాగులవరం సొసైటీ అధ్యక్షుడు చిలకపాటి వెంకటేశ్వర్లు, కావలి ఏఎంసి డైరెక్టర్ ఎల్ సుదీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## విసిఆర్ ను కలిసిన వైకాపా నాయకురాలు సంపూర్ణ



**కొడవలూరు,జనవరి 28 ప్రభాతవార్త :** నెల్లూరు డీసీఎంఎస్ మాజీ చైర్మన్,వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి వీరి చలపతిరావును నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి గా వద్దే సంపూర్ణ నియమితులైన సందర్భంగా నార్త్ రాజుపాలెం వి సి ఆర్ అతిథి గృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి సాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.కొన్ని అంశాలను విసిఆర్ కు తెలియపరచి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా సంపూర్ణ మాట్లాడుతూ తమకు అప్పగించిన బాధ్యతను ప్రజల కోసమే పనిచేస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని ఆమె అన్నారు.

## పశు వ్యాధులు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి



**విడవలూరు,జనవరి28 ప్రభాతవార్త:** మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం డాక్టర్. గౌతమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ శిబిరాల్లో పాడి పశువులకు పరీక్షలు, గొర్రెలకు బొబ్బర వ్యాధి నిరోధికా టీకాలు, కోళ్లకు కొక్కెర వ్యాధి నిరోధిక టీకాలు వేయడం జరుగుతుందని ప్రతి రైతు వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ రైతులతో మాట్లాడుతూ పశువులు, గొర్రెలు,మేకలు, లేగ దూడలు నట్టల నివారణ మందును ఉచితంగా రైతులకు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది షాలిని, మడపర్తి ప్రసాద్, ఎం శ్రీనివాసులు, వేణు, మురళి, గోపాలమిత్రాలు విజయ్ కుమార్, కృష్ణ ప్రసాద్, టి. రవీంద్ర, రైతులు పాల్గొన్నారు.

